## మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వివిధ అభివద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన కార్యక్రమాలు

3



కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
మంగళవారం 06 మే 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### అర్హతలతో సంబంధం లేకుండా..

# పూర్వ వీఆర్ఏ, వీఆర్ఓలకు జీపీఓలుగా అవకాశం కల్పించాలి





- అధికారులను కోరిన తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రెవెన్యూ శాఖలో పని చేసి, అపార అనుభవం కలిగిన పూర్వ వీఆర్ఏ, వీఆర్ఓల కు అర్హతలతో సంబంధం లేకుండా గ్రామ పాలన అధికారులుగా(జీపీఓ) మిగతా 2లో..

## ఉద్యోగులను చులకనగా చూడొద్దు

- ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి...
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎంపీ రవిచంద్ర

2



## సహజ సిద్ధమైన మామిడి పండ్లను విక్రయించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కొనుగోలుదారులకు కార్బోరహిత మామిడి పండ్లను అందించాలి
- ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లోని మామిడి పండ్ల స్టాల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



4

## కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి

- నాయి బ్రాహ్మణుల కు రుణాలు రాయితీలు కల్పించాలి
- కులవృత్తులను కాపాడాలి
- నాయి బ్రాహ్మణుల కు పేటెంట్ హక్కులు కల్పించాలి
- నాయి బ్రాహ్మణుల ప్రదర్శన
- అంబేద్కర్‌కు వినతి పత్రం
- వినూత్నంగా కటింగ్ చేస్తూ నిరసన
- అసిస్టెంట్ కలెక్టర్‌కు వినతి పత్రం
- ధర్నా చౌక్‌లో సభ



5

### అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి....

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలానికి చెందిన సిహెచ్. కార్తిక్ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్, పొన్నేకల్ లో 2023-24 విద్యా సంవత్సరంలో సి.ఎస్.ఈ. బ్రాంచ్ నందు చేరానని, అనివార్య కారణాలవల్ల చదువు ఆపివేసినప్పటికీ నా సర్టిఫికెట్స్ ను ఇవ్వకుండా నాలుగు సంవత్సరాల ఫీజు తీసుకురమ్మంటున్నారని, తన విద్యా సర్టిఫికెట్స్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ళ గ్రామానికి చెందిన కే. శైలజ తనకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ మండలం ఎంపీడీవోకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం అర్బన్ రామన్నపేటకు చెందిన ఎస్.కే. నాగుల్ మీరా తనకు బ్యాడ్జి లైసెన్స్ హెవీ లైసెన్స్ ఉన్నాయని, ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలో డ్రైవర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వెలుగుమట్ల రెవెన్యూ గొల్లగూడెం గ్రామస్థులు తమ గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

### సీఎస్‌ను కలిసిన ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుని కలిసి అభినందనలు తెలిపిన ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఉద్యోగులకు రావలసిన బకాయిలు చెల్లించుటకు నూతన పిఆర్సిని ఏర్పాటు చేయుటకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

### అర్హతలతో సంబంధం లేకుండా..

# పూర్వ వీఆర్ఏ, వీఆర్ఓలకు జీపీఓలుగా అవకాశం కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి..)

అవకాశం కల్పించాలని తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) కోరింది. టీజీఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి సమక్షంలో సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.భిక్షం అధికారులను కలిసి జీపీఓల నియామకంపై వినతిపత్రం అందచేసి పలు విషయాలను వివరించారు. రెవెన్యూ విభాగంలో నేరుగా వీఆర్ఏలుగా నియామకమై 2018-19లలో వీఆర్ఓలుగా సుమారు 250 మంది పదోన్నతి పొందినట్టుగా గుర్తు చేశారు. వీరంతా కూడా ప్రస్తుతం వివిధ విభాగాలలో సేవలు అందిస్తున్నట్టుగా చెప్పారు. వీరంతా మళ్లీ రెవెన్యూ శాఖలోకి వచ్చి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ జీపీఓల నియామకానికి సంబంధించిన జీవోలో పేర్కొన్న కొన్ని నిబంధనలు అడ్డుగా ఉన్నాయన్నారు. ఐదేళ్ల సర్వీసు అనే నిబంధన వీరికి తీవ్ర ఆటంకంగా మారిందని గుర్తు చేశారు. చాలా మంది వీర్వోఓలు పదో తరగతి విద్య అర్హతతో అనేక సంవత్సరాల సేవలు అందించారన్నారు. రెవెన్యూ శాఖలో వారి అనుభవాన్ని ఉపయోగించుకోవడానికి వారిని రెవెన్యూ శాఖలో జీపీఓలుగా అవకాశం కల్పించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామ రెవెన్యూ అధికారుల (వీఆర్ఓ) పోస్టులను షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు ఇచ్చారన్నారు. నాడు కనీస విద్య అర్హత పదో తరగతిగానే ఉందన్నారు. నిబంధనలకు లోబడి వారిని స్క్రీనింగ్ పరీక్షకు హాజరు కావడానికి అవకాశం ఇవ్వాలన్నారు. ఇదే కాకుండా పూర్వ వీఆర్ఏ, వీఆర్ఓలలో చాలా మంది ఇంటర్మీడియట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిల వరకు విద్యార్హతలను కలిగి ఉన్నారని గుర్తు చేశారు. గతంలో వారు రెవెన్యూ శాఖలో కొనసాగిన సమయంలో విధుల్లో సమగ్ర అనుభవాన్ని కలిగి ఉన్నారన్నారు. భూ పరిపాలనతో వారికి పరిచయం ఉండటం వలన వారికి జీపీఓలుగా అవకాశం కల్పిస్తే అంకితభావంతో పని చేస్తూ ముఖ్యంగా భూ భారతి చట్టం వచ్చిన నేపథ్యంలో వారు సమర్ధవంతంగా పని చేస్తారన్నారు. చాలా మంది పూర్వ వీఆర్ఏ, వీఆర్ఓలు జీపీఓ పోస్టులకు వివిధ సాంకేతిక కారణాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేకపోయారన్నారు. ఇలాంటి కేసులను జిల్లా కలెక్టర్, సీసీఎల్ఏ పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఐదు సంవత్సరాల సర్వీసు లేనప్పటికీ ఇతరత్రా అర్హత కలిగి ఉన్నవారందరికీ, పూర్వ వీఆర్ఓలకు జీపీఓలు చేసేందుకు కనీస విద్యార్హత పదో తరగతి చేయాలని కోరారు. టీజీఆర్ఎస్ఏ వినతిపత్రంలో పేర్కొన్న అన్ని రకాల అంశాల పట్ల అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు. అతి త్వరలోనే అధికారంగా ప్రకటన రానున్నట్టుగా తెలిపారు.

# ఉద్యోగులను చులకనగా చూడొద్దు

- ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి...
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎంపీ రవిచంద్ర

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రైతులు, ఆర్టీసీ కార్మికులు, ప్రభుత్వోద్యోగులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.ప్రజల సమస్యల్ని పరిష్కరించడంలో చిత్తశుద్ధి పూర్తిగా లోపించడంతో బ్లాక్ మెయిల్‌కు దిగుతున్నారని,"డైవర్షన్



పాలిటిక్స్" చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల సుపరిపాలనలో అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా మారిన రాష్ట్రాన్ని పాలన చేతగాని రేవంత్ రెడ్డి అధోగతి పట్టిస్తున్నారని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ప్రభుత్వోద్యోగులు,ఆర్టీసీ కార్మికుల సమస్యల్ని పరిష్కరించడం చేతకాక బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారని,బెదిరిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే రాష్ట్రం అప్పుల పాలైందని, దివాళా తీసిందని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రతి సందర్భంలోనూ పదేపదే అంటూ తెలంగాణ పేరుప్రతిష్టలను దిగజార్చారని ఎంపీ వద్దిరాజు మండిపడ్డారు. ప్రజలకిచ్చిన 432 అలవికాని హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. రేవంత్ రెడ్డి ప్రధాన ప్రతిపక్షంపై దుష్ప్రచారానికి స్వస్తి పలికి ప్రజలెదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,లేనిపక్షంలో ప్రజా క్షేత్రంలో అవమానాలు తప్పవని,తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

# వడ దెబ్బతో కార్మికుడు మృతి

- కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి: సిపిఎం జిల్లా నాయకులు దొంగల తిరుపతిరావు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగర పరిధిలోని కైకొండాయి గూడెం ప్రాంతానికి చెందిన బోల్లపు శ్రీనివాస్ రెడ్డి (47) వడదెబ్బతో మృతి చెందారు. గత 3 రోజులుగా వాంతులు ,విరేచనాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాస్ రెడ్డి తెల్లవారుజామున ఐదున్నర గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబీకులకు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. బల్లేపల్లి ప్రాంతంలో ఉన్న ప్రైవేటు యు పి వి సి లో ఇండస్ట్రీలో పనిచేస్తున్న శ్రీనివాసరెడ్డి రోజువారి కూలి నిమిత్తం విధులకు హాజరుకాగా ఆ పని ప్రదేశం లో తీవ్ర ఎండతో సోమసిల్లీ పడిపోవడంతో స్థానికులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మూడు రోజులు పాటు చికిత్స పొందిన శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్యం క్షీణించి మృత్యువాత పడ్డారు, కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉన్న వ్యక్తి మృత్యు వాత పడడంతో కుటుంబీకులు



కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు. శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని సిపిఎం జిల్లా నాయకులు దొంగల తిరుపతిరావు పరామర్శించి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.శ్రీనివాసరెడ్డి కుటుంబానికి విధంగా ఆదుకొని తగిన విధంగా సహాయ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వివిధ అభివద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన కార్యక్రమాలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మంత్రుల పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్, రఘునాధపాలెం వద్ద నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశంను పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారని, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో మెడికల్ విద్యార్థుల అవసరాల దృష్ట్యా నూతన వైద్య కళాశాల భవన నిర్మాణం కోసం రఘునాధపాలెం వద్ద భవన నిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మంత్రులతో శంకుస్థాపనకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలి, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. మంత్రులు ప్రభుత్వ



ఆసుపత్రిని సందర్శిస్తారని తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నూతన భవనాలకు శంకుస్థాపన పూర్తిచేసిన తర్వాత కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్, ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, దోబీ మిషనరీస్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, మెడికల్ కళాశాల బాలుర వసతిగృహం, ఎంసిహెచ్, యునాని, ఆయుర్వేద వైద్యశాల, ఓపి, మార్చురీ పక్కనున్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. దవాఖానకు వచ్చే వాహనాల పార్కింగ్, హాస్పిటల్ ప్రధాన గేట్, బయట వాహనాల రద్దీ నియంత్రణ, ప్రధాన మార్గం విషయమై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని



రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, సౌకర్యాలు, నిర్వహణ గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రిలో నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు. టూ వీలర్, కార్లు పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా సూచికలు ప్రదర్శించాలని అన్నారు. టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజేశ్వర రావు, సహాయ మున్సిపల్ కమీషనర్ షఫీయుల్లా, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఊరట

- చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి, మద్దినేని స్వర్ణ కుమారి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. 113మంది లబ్దిదారులకు సుమారు రూ. 40లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నా రన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

## అకుంఠిత దీక్షతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఐదుగురు స్టూడెంట్స్‌కి మీ... పరిజ్ఞానాన్ని పంచి ఉన్నతులను చేయండి
- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను అభినందించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించి, అకుంఠిత దీక్షతో, విద్యతో పాటు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఇటీవల పదో తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకింగ్ లు సాధించిన విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కాసేపు ముచ్చటించారు. భవిష్యత్‌లో మీరు ఏమీ కావాలనుకుంటున్నారని జిల్లా కలెక్టర్ వారి మాటల్లోనే అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మీరు ఎంతగానో శ్రమ చేస్తే కానీ ఈ స్థాయికి రావడం జరిగిందని, ప్రస్తుతం విద్యలో వెనుకబడిన విద్యార్థులకు విద్యా మెళకు వలను నేర్పుతూ ఐదుగురు విద్యార్థులను చైతన్యవంతులను చేసి మరల తన వద్దకు వచ్చి ఆ ఐదుగురిని స్టూడెంట్స్ ను తనకు చూపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజను మీరు ఆదర్శంగా తీసుకొని విద్యా రంగంలో మరింత ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థలో తాము సభ్యత్వం పొందామని, తమను విష్ చేయండి... బ్లెస్ చేయండి... గైడ్ చేయండి... మీరే... మాకు.. రోల్ మోడల్... అంటూ... జిల్లా కలెక్టర్ తో విద్యార్థులు సంభాషించారు. ఏ రంగంలో నైనా కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటేనే సాధ్యమవుతుందని, మీరు కన్న కలలను సాకారం చేసుకునేందుకు శ్రమించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముగ్గురు టాపర్స్ భువన శ్రీ, శిరీష, శ్రీజలను శాలువాతో సత్కరించి వారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక బాధ్యులు డాక్టర్ నజీర్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడికి ఎంపీ వద్దిరాజు పరామర్శ





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు చెంగలి నర్సింహారావును పరామర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వెంగన్నపాలెంకు చెందిన నర్సింహారావు అస్వస్థతకు గురైనట్టు తెలుసుకున్న ఎంపీ రవిచంద్ర నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా డైరెక్టర్ డాక్టర్ బీరప్పకు సిఫార్సు చేశారు. బీరప్ప ఆదేశానుసారం నిపుణులైన వైద్యులు నర్సింహారావుకు మెరుగైన సేవలందించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు సోమవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, సంజీవ్ నాయక్, గిరిబాబు, ఆవుల రామారావు తదితరులతో కలిసి ఆస్పత్రికి వెళ్లి నర్సింహారావు, ఆయన భార్య నాగమణి, కూతురు నాగశైలును పరామర్శించారు, ఆయన త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీ వద్దిరాజుతో కలిసి హైకోర్టు న్యాయవాది ఊసా రఘు, జర్నలిస్ట్ బాపట్ల మురళి నర్సింహారావును పరామర్శించారు.

## ఎంపీ వద్దిరాజు అనుచరుడు ఆకుల సాయికి పరామర్శ



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అనుచరుడు ఆకుల సాయి అస్వస్థతకు గురై సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో చేరారు. విషయం తెలియగానే ఎంపీ రవిచంద్ర యశోదా ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి తన ప్రధాన అనుచరుడైన సాయికి మరింత మెరుగైన వైద్య సేవలందించాల్సిందిగా కోరారు. ఆస్పత్రి యాజమాన్యం వెంటనే స్పందిస్తూ నిపుణులైన వైద్యుల చేత ఆయనకు అవసరమైన శస్త్రచికిత్స చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు సోమవారం మధ్యాహ్నం ఆస్పత్రికి వెళ్లి ఆకుల సాయి, ఆయన భార్య సంధ్యను పరామర్శించి మనోధైర్యాన్నిచ్చారు. సాయి ఆరోగ్య పరిస్థితిని గురించి ఎంపీ వద్దిరాజు వైద్యులను అడిగి తెలుసుకున్నారు, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా



**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి**

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గత ఇందిరమ్మ కమిటీల ఇచ్చిన పేర్లను వెంటనే రద్దు చేయాలని అధికారులు తిరిగి రీ వెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమ వారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రీ వెరిఫి కేషన్ చేయకుండా అనర్హులకు ఇస్తే ఎంతటికైనా సిద్ధపడతామని వారు హెచ్చరించారు వివిధ గ్రామాల నుండి ఇచ్చిన అర్హుల జాబి తాను ఎంపీ ఈవో వాల్మీకి మరియు తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి విష యాన్ని జిల్లా కలెక్టర్ కు తెలియజేసి ఆరుగుల జాబితాను మరొక సారి అర్హుల జాబితాను మరొకసారిపరిశీలిస్తామని హామీ ఇచ్చారు పార్టీ మండల అధ్యక్షులు వాచపల్లి లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పోట్ల వెంకటప్రసాద్ బంక మల్లయ్య నాయకత్వం వహించగా వీరి వెంట లబ్ధిదారులతో పాటు వివిధ గ్రామాలనుండి నాయకులు పి శివరాజు సిహెచ్ భిక్షం బత్తుల వెంకట్రావు పంది శ్రీను ఏలూరి రమేష్ షేక్ కాజా కొమ్మూరి రమేష్ పి కోటేష్ యాదవ్ మల్లెపల్లి శంకర్ పోటు ప్రసాద్ పోట్ల రవి టి గురుమూర్తి నాగార్జున సంజీవరెడ్డి పడిశాల భద్రయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పెద్ద సంఖ్యలో పాల్గొన ఈ కార్యక్రమం లో మహిళలు తమ ఆవేదనను అధికారులకు విన్నవించుకున్నారు.

## చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**కొత్తగూడెం, మే05(కెరటం న్యూస్)**

బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, ఇతరులు వేసిన చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ వచ్చే నెల 9 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్, చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కొత్తగూడెం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఈనెల 5 నుండి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహిస్తామన్నారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతూ.. ప్రత్యేక లోక్ అదాలత్ లలో ఇరువర్గాలు కానీ కేసులలో ఉన్న ఏ ఒక్క వ్యక్తి గానీ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించి మేము కేసు రాజీ పరుచుకుంటామని తెలిపితే న్యాయ సేవా అధికార సంస్థ వారు అందుకు సంబంధించిన కేసు వివరాలు తెలుసుకొంటారన్నారు. వారి కేసు ఏ కోర్టులో ఉన్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు తెప్పించుకొని ఆ కేసులలో ఉన్న ఇరవర్గాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి పిలిపించి ఇరువర్గాల సమక్షంలో గానీ వారి న్యాయవాదుల సమక్షంలో గానీ లేదా మధ్యవర్తిత్వం నిర్వహించి వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారము కనుగొనేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వ కంగా రాసి ఇరు వర్గాలకి అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా అవార్డు కాపీని తక్షణమే అందజేసేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. పై ప్రత్యేక లోక్ అదాలతులలో ఎవరైనా కక్షిదారులు డబ్బులు పూర్తిగా చెల్లించాటానికి సిద్ధంగా లేకపోయినట్లయితే కేసు వేసిన వ్యక్తిని ఒప్పించి కొన్ని వాయిదాల లో చెక్ అమౌంట్ చెల్లించేలా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మధ్యవర్తులు కృషి చేస్తారన్నారు. కావున చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ లన్ని పైన సూచించిన తేదీలలో సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు.

# సహజ సిద్ధమైన మామిడి పండ్లను విక్రయించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కొనుగోలుదారులకు కార్భోరహిత మామిడి పండ్లను అందించాలి
- ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లోని మామిడి పండ్ల స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రైతులు, వినియోగదారులు మామిడి పండ్ల మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం నగరం లోని పెవిలియన్ గ్రౌండ్ లో కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా స్టాల్‌ను జిల్లా సందర్శించారు. స్టాల్ లో ఉంచిన పలు రకాల మామిడి పండ్లను పరిశీలించారు. స్టాల్ నిర్వాకులు బాణోత్ లక్ష్మణ్ నాయక్ తో కలెక్టర్ ముచ్చటించారు. గత 13 సంవత్సరాలుగా మామిడి పండ్లను నేరుగా అమ్ముతున్నానని, ముందుగా ఒకడిగా మొదలు పెట్టి నేను 10 మందికి పని కల్పించి వ్యాపారం చేస్తున్నానని తెలిపారు. ప్రజల నమ్మకం తో కార్బైడ్ రహిత పండ్లలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పలు రకాల మామి పండ్లలను అమ్మడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ చొరవతో ప్రత్యేకంగా రోటరీనగర్ లో మామిడి పండ్ల



మార్కెట్ రావడం తో అక్కడ కూడా ఒక స్టాల్ ఏర్పాటు చేశామని రైతు లక్ష్మణ్ నాయక్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరం



రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేశామని, స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని, రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్



లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూస్తు న్నమని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాల తో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయించుకుం టారని కలెక్టర్ తెలిపారు. రైతులకు, వినియోగ దారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని, దళారులు లేకపో వడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, హార్టికల్చర్ అధికారిణి అనితశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు పలువురికి ఆత్మీయ పరామర్శ







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తిరుమలాయపాలెం మండలం పెండిప్రోలు గ్రామంలో నాయకులను, కార్యకర్తలను కలిసి విస్తృత పర్యటన చేసిన జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్. ఇటీవల బచ్చు నాగన్న చనిపోయారు వారి చిత్రపటానికి నివాళు లర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించినారు. చామకూరి సత్యం కాలు ఆపరేషన్ అవ్వగా, వారిని పరామర్శించినారు. పసలాది రమేష్ పరాలిసిస్ రాగా వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. చామకూరి రామయ్య కుమారుడు ఉపేందర్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా వారిని పరామర్శించినారు. కట్టోజు రామ్మూర్తి తల్లిగారు కట్టోజు గోవిందమ్మ క్యాన్సర్ తో బాధపడుతుండగా, వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల కిలారి వెంకయ్య ప్రమాదవశాత్తు మొక్కజొన్న పొలంలో మంటలు అంటుకుని చనిపోయారు, వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించినారు. మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి భార్య పద్మ ఇటీవల చనిపోయారు, వారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఇటీవల గోపోజు జార్జ్ చనిపోయారు, వారి చిత్రపటానికి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ధనియాకుల ఉపేందర్ కుమారుడు లోకేష్ రోడ్డు ప్రమాదంలో కాళ్ళు ఫ్రాక్చర్ అవ్వగా, లోకేష్‌ను పరామర్శించినారు. రావూరి సురేందర్ దశదిన కార్యక్రమానికి హాజరై, వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినారు. నాగండ్ల పుల్లయ్య కోతుల దాడిలో కాలు ఫ్రాక్చర్ అవ్వగా, వారిని పరామర్శించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పరికపల్లి శేఖర్, తిరుమలాయపాలెం పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, తాతా రవీందర్ నాయకులు పసలాది సత్యనారాయణ, చామకూరి సురేందర్, పసలాది ముత్తయ్య, గోకినపెల్లి ఉపేందర్, తాతా మనోజ్, చామకూరి శరత్, పులిగుజ్జు మహేష్, చామకూరి కృష్ణయ్య, గోపోజు నాగరాజు, ఆరే వీరన్న, డి. లక్ష్మయ్య, ఎనగందుల సత్యం, రావూరి శశి, గోకినపల్లి వెంకన్న, చామకూరి కిరణ్, శేఖర్, నాగేందర్, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కానూరి సాంబశివరావుకి అశ్రు నివాళులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో సారధి నగర్ నందు నివాసం వుంటున్న ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి కానూరి సాంబశివరావు అనారోగ్య కారణాలతో మరణించారు. వారి మరణవార్త తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించటం జరిగింది. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ



సానుభూతిని తెలియచేసిన వారిలో మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, రిటైర్డ్ సిఐ యడవల్లి సుధాకర్ రావు, ఆకుతోట ఉపేందర్ రావు, శ్యామ్, సీతారామయ్య మరియు మాజీ కౌన్సిలర్ వంగాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి

- నాయి బ్రాహ్మణుల కు రుణాలు రాయితీలు కల్పించాలి
- కులవృత్తులను కాపాడాలి
- నాయి బ్రాహ్మణుల కు పేటెంట్ హక్కులు కల్పించాలి
- నాయి బ్రాహ్మణుల ప్రదర్శన
- అంబేద్కర్‌కు వినతి పత్రం
- వినూత్నంగా కటింగ్ చేస్తూ నిరసన
- అసిస్టెంట్ కలెక్టర్‌కు వినతి పత్రం
- ధర్నా చౌక్‌లో సభ





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్న కార్పొరేట్ సెలూన్లను వెంటనే మూసివేయాలని, నాయి బ్రాహ్మణుల ను వృత్తి భివృద్ధి పరంగా రుణాలు, రాయితీలను అందజేయాలని, దెబ్బతింటున్నవృత్తులను కాపాడాలని కోరుతూ ఖమ్మం నగరంలో సోమవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి, ధర్నా చౌక్ లో నిరసన సభ తలపెట్టారు. అంతకుముందు పెవిలియన్ గ్రౌండ్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు కార్పొరేట్ సెలూన్ ల వ్యవస్థకు వ్యతిరేకంగా కటింగ్ చేస్తూ వినూత్న నిరసన ప్రకటించారు . అనంతరం ధర్నా చౌక్ లో జరిగిన నిరసన సభ ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సంఘం అధ్యక్షులు ఎలమందల జగదీష్ నాయి మాట్లాడారు. వేలాది మంది నాయి బ్రాహ్మణులు శతాబ్దాల నుండి కులవృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని, కార్పొరేట్ సెలూన్ల కారణంగా వారి జీవనోపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తి పై వారికే పేటెంట్ హక్కు కల్పించి, ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. అదేవిధంగా వృత్తిదారులకు రుణాలు, రాయితీలు కల్పించాల, పదిలక్షల రూపాయల మేరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడా పెట్టుబడి దారులు, కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేస్తున్న సెలూన్ లను మూసి వేసేవరకు పోరాటం ఆగదని తెలిపారు. ధర్నాకు సిపిఐ, టిఆర్ఎస్, బిజెపి, ప్రజా పంథా మాస్ లైన్ వంటి పార్టీలతోపాటు వివిధ కుల ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని, మద్దతు ప్రకటించారు. బిజెపి నుండి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. వారి కులవృత్తిపై వారికే పేటెంట్ హక్కు ఉండే విధంగా తమ పార్టీ కృషి చేస్తుందని హామీని ఇచ్చారు. టిఆర్ఎస్ నాయకుడు మురళీకృష్ణ మాట్లాడుతూ మేడిన్ ఇండియా, మేకింగ్ ఇండియా అంటూ నినాదాలు ఇచ్చే పాలకులు నాయి బ్రాహ్మణుల కులవృత్తి దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తమ వంతు మద్దతు , సహకారం ఉంటుందన్నారు. సిపిఐ నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థ సకల కుల వృత్తులను దెబ్బతీస్తుందని , కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు చేయాలని తెలిపారు. ప్రజా పంథా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఏ సమయములోనైనా సంఘీభావం ప్రకటించడానికి సిద్ధంగా ఉంటామన్నారు. చాకలి ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కొత్త కుండ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు మరి ఎలాంటి వృత్తి పన్నులు లేని కారణంగానే అగ్రవర్ణాలు సైతం నాయి బ్రాహ్మణ కులవృత్తిపై దృష్టి సారించి , కార్పొరేట్ స్థాయి సెలూన్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి అంటే మనం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కులవృత్తుల ఫెడరేషన్లకు నిధులు ఇచ్చి ఆయన వృత్తులపై ఆధారపడ్డ నిరుపేద వర్గాలను ఆదుకోవాలని కోరారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా నాయి బ్రాహ్మణులు సమస్యల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీలు , బూర్జువ సంఘాలు మన సమస్యలు పరిష్కరించవని గమనించాలన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో నేపథ్యంలో అన్ని రకాల కుల వృత్తులు దెబ్బ తిన్నాయని , మిగిలిన వృత్తుల పరిరక్షణకు కుల ప్రజా సంఘాలతో పాటు ప్రతి ఒక్కరూ సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబాబాద్ కు చెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ దిశా నిర్దేశం చేసే ఖమ్మం నుండి ఇలాంటి ఉద్యమం మొదలుకావటం అభినందనీయమని , దీనిని రాష్ట్రస్థాయిలో విస్తరింప చేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత నాయి బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరికి పూలమాలలు వేసి , ప్రార్థన చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి నాయి బ్రాహ్మణుల డిమాండ్ల తో రూపొందించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆయా పార్టీలు, ఆయా సంఘాల నాయకు లు డాక్టర్ శీలం పాపారావు , సన్నే ఉదయ ప్రతాప్ , ఆవుల అశోక్ , సామాజికవేత్త కొత్తపల్లి రవి (హైదరాబాద్ ) జిల్లా నాయకులు నగర నాయకులు మండల నాయకులు సంఘ సభ్యులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్రమంగా నివసిస్తున్న వలసదారులను పంపించేయాలి

- సీపీ, జిల్లా అడిషనల్ కలెక్టర్లకు బిజెపి వినతి
- కార్డన్ సెర్చ్ నిర్వహించి జల్లెడపట్టాలి
- జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల వలసదారులను గుర్తించి వారివారి దేశాలకు పంపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లకు వినతిపత్రాలను సమర్పించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పోలీసుశాఖతో పాటు పరిపాలనశాఖలకు వినతిపత్రాలు సమర్పించారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, పోలీసు కమిషనర్ కార్యాలయాలకు వెళ్లిన బిజెపి శ్రేణులు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వం లో అడిషనల్ కలెక్టర్, పోలీస్ కమిషనర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ పాకిస్తాన్ మద్దతుతో దేశంలో అశ్రయం పొందిన ఉగ్రవాదులు గత నెల కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడికి పాల్పడి 26మందిని పొట్టన పెట్టుకున్న సంఘటన బాధాకరమన్నారు. ఆ దాడితో దేశం స్తంభించి పోయిందని, ఉగ్రచర్యలను తిప్పికొట్టేందుకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే పలు కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు రక్షణ శాఖకు పలు బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు. అందులో భాగంగానే దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాలకు చెందిన వలసదారులను చేధించి వారి దేశాలకు పంపించాలని చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాల్లో నివసిస్తున్న ఇతర దేశాలకు చెందిన వారిని కార్డన్ సెర్చ్ నిర్వహించి గుర్తించాలని కోరారు. హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వు నెంబర్ 25022/28/2025%-%ఎఫ్.ఐ, ఫారినర్స్ యాక్ట్‌లను పరిగణనలోకి తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవీ.రమేష్, శీలం పాపారావు, గెంటేలా విద్యాసాగర్, పాలేరు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ నున్నా రవి కుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మధిర అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ పెరుమాళ్లపల్లి విజయరాజ్, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ అధ్యక్షులు గడిల నరేష్, త్రీటౌన్ అధ్యక్షురాలు దార్ల మల్లేశ్వరి, రూరల్ మండల అధ్యక్షుడు జాటోత్ మధు నాయక్, నాయకులు రుద్ర ప్రదీప్, అత్తి విజయారెడ్డి, దొడ్డా అరుణ, మందా సరస్వతి, వీరవెల్లి రాజేష్ గుప్తా, రవి రాథోడ్, రవీందర్, యుగంధర్, ఆర్‌విఎస్.యాదవ్, శాసనాల సాయిరాం, పసుమర్తి సతీష్, దార్ల శంకర్, పి.జనార్దన్, పాలెపు రాము, మార్తి వీరభద్రప్రసాద్, టి.భద్రం, డి.దాస్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవులను ఐక్యం చేసిన కార్ల్ "మార్క్స్" సిద్ధాంతం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్ల్ మర్క్స్ 207వ జయంతి

**కొత్తగూడెం, మే05(కెరటం న్యూస్)**



పెట్టుబడి దారులకు సాగిస్తున్న దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు, కష్టజీవులను ఏకం చేసే సిద్ధాంతాన్ని రూపకల్పన చేసి, మానవ శ్రమకు విలువ చేకూర్చిన మహామేధావి కార్ల్ మర్క్స్ అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మార్క్స్ 207వ జయంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్లో సోమవారం మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రామిక జీవులకు పని గంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గపోరే అంతిమ విజయం సాధిస్తుందని చెప్పిన మహా మేధావి, మానవతావాది మార్క్స్ అని కొనియాడారు. మార్క్సిజం ప్రపంచ మానవాలికి దిక్సూచి వంటిదని, అన్యాయం, దోపిడి, అవినీతి నిర్మూలించబడాలంటే మార్క్సిజానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొరిమి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, నూనావత్ గోవిందు, గుత్తుల శ్రీనివాస్, దారా శ్రీనివాస్, గౌనె మని, సురేష్, లక్ష్మీనారాయణ ధనలక్ష్మి, దార లక్ష్మి, అక్తర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ హాల్ నిర్మాణానికి సింగరేణి స్థలం కేటాయించాలి

**కొత్తగూడెం, మే05(కెరటం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఆదనవు కలెక్టర్ విద్యాచందనకు మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి కమిటీ హాలు నిర్మాణానికి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు ప్రక్రియ కూడా పూర్తయి శంకుస్థాపన చేసి ఉన్నారని, సింగరేణి అధికారులతో మాట్లాడి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని నిధులు వృధా కాకుండా త్వరగా అధికారులతో మాట్లాడలని బండారి కోరారు. 35 వార్డులోని 40 లక్షల రూపాయలతో డ్రైన్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ కూడా పూర్తయి స్థానిక శాసనసభ్యులచే శంకుస్థాపన చేయడం కూడా జరిగిందని, అధికారుల నిర్లక్ష్యం వల్ల డ్రైన్ నిర్మాణం జాప్యం జరుగుతుందని, డ్రైన్ ల టెండరు ఓపెన్ చేసి డ్రైన్ నిర్మాణం చేపట్టాలని బండారి కోరారు.